ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 14 ఏప్రిల్ , 2025 | పేజీలు :06

## కుంటాల లో అలరించిన అంతరాష్ట్ర కుస్తీ పోటీలు...



**ప్రజాపక్షం/కుంటాల :** కుంటాల మండల కేంద్రంలో మహాదేవుని జెండా జాతర ఉత్సవాలు ఆదివారం ముగిశాయి.మహాదేవుని జెండాను భక్తి శ్రద్ధలతో ఊరేగించారు.యువకులు జెండాను ఎత్తుకొని నృత్యాలు చేశారు.120 కిలోల బండ రాయి ని జక్కుల గజేందర్,ఎల్లమ్మల గజేందర్,జక్కుల పండరి లు పైకి ఎత్తి సత్తా చాటారు.ఈ సందర్భంగా నిర్వహించిన కుస్తీ పోటీలు అలరించాయి.జిల్లా నలుమూలల నుంచే కాకుండా మహారాష్ట్ర నుండి పేరుమోసిన మల్ల యోధులు బస్తీమే సవాల్ అంటూ కుస్తీ పోటీల్లో తలపడ్డారు.పోటీలను తిలకించేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు.ఫైనల్ల్లో నాందేడ్ జిల్లా బిద్రాలి కి చెందిన సాయినాథ్ విజేతగా నిలిచారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విజేత కు రూ.5100 నగదు అందజేసి ఘనంగా సన్మానించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ సభ్యులు జుట్టు సుధాకర్,జక్కుల గజేందర్,రాములు,సాయన్న,భోగ గోవర్ధన్,భూమన్న తదితరులు పాల్గొన్నారు.

### అధికారులు..ఉన్న లేనట్టేనా..?

# తాగునీటి కోసం అల్లాడుతున్న జనం..



పట్టించుకోని పంచాయతీ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు..

. అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక నాయకులు..



**ప్రజాపక్షం/బైంసా(కుభీర్) :** నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీలో వాటర్ సమస్య తీవ్రంగా ఉంది.ప్రతిరోజు తాగునీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఒకపక్క ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.

**ప్రజా ప్రతినిధుల వద్దకు పరుగులు తీస్తున్న ప్రజలు..**

మండల కేంద్రమైన కుభీర్ లోని కాలనీలో వాటర్ సమస్య తో ఇబ్బందులు ఏర్పడ్డాయి సమస్య అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.అధికారులు పట్టించుకోకపోవడంతో మాజీ కాలనీవాసులు ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డిని కలిసి సమస్య విన్నవించారు.ఆయన స్పందించి వెంటనే బోరు బండిని పంపించి బోర్ వేయించి మోటర్ సైతం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు.అదేవిధంగా ఇంకో కాలనీలో వాటర్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామపంచాయతీ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు.ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తేవడంతో స్పందించిన అధికారులు బోరు వేయించి వాటర్ సమస్య పరిష్కరింస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.ఇదే సమస్య దీక్ష చేయడానికి ముందు సమస్య పరిష్కరిస్తే బాగుండేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.మండలంలోని ''జాంగాం'' గ్రామంలో వాటర్ సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు.మిషన్ భగీరథ నీళ్ల గ్రామంలో వస్తున్న లీకేజీల వల్ల నీళ్లు నేల పాలవుతున్నాయి.మురికి కాల్వల నుండి పైప్ లైన్లు ఏర్పాటు చేయడంతో లీకేజీ ఏర్పడి నీళు కలుషితమై రోగాల పాలు అవుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.సంవత్సరాల తరబడి లీకేజీలు ఏర్పడ్డ రిపేరు చేయకపోవడం గమనార్ధం సంబంధిత పంచాయతీ అధికారి విధులకు సక్రమంగా హాజరు కాకుండా గ్రామ సమస్యలు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఏదో వారానికి ఒక సారి వస్తు రిజిస్టర్లో సంతకాలు చేసి వెళ్తున్నారే తప్ప గ్రామ సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఎంపీడీవో నవనీత్ కుమార్ కలిసి విన్నవించారు.అయినా పంచాయతీ సెక్రెటరీ లక్ష్మ ణ్ పనితీరులో ఏ మాత్రం మార్పు కనిపించడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లీకేజీలు రిపేరు చేయించండి సారు అంటే రిపేర్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చేస్తారని మేమెందుకు చేస్తామని నిర్లక్ష్యపు సమాధానం ఇస్తూ సమస్యను పరిష్కరించడానికి నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత సెక్రెటరీ పై అధికారు లు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిసోంది.

**మండల అభి- వృద్ధి అధికారి ప్రత్యేక అధికారిగా ఉన్న గ్రామాల్లోనే సమస్యలు తీవ్రం..**

మండల అభివృద్ధి అధికారి ప్రత్యేక అధికారి గా ఉన్న గ్రామాలలోని సమస్యలు తీవ్రంగా ఉన్నాయి మండల కేంద్రమైన కుభీర్ తో పాటు మండలంలోని జాంగాం,సిర్ పెల్లి,తదితర గ్రామాలకు మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నారు.అయితే స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నారు.అయితే స్పెషల్ అఫీసర్ గా ఉన్న గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో ఊరికే కాలువలలో చెత్తాచెదారం పేరుకుపోయి ఇక్కడ చూసిన చెత్తా కుప్పలే దర్శనమిస్తాయి మండల అభివృద్ధి అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న గ్రామ పంచాయతీల పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామపంచాయతీలలో పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు

ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వలేనా..?

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలో 41 గ్రామపంచాయతీలు ఉన్నాయి.జిల్లాలోని కుభీర్ మండలం పెద్ద మండలం గాఉంది. అయితే స్థానిక అధికారులు సమస్యలపై దృష్టి పెట్టకపోవడంతో మండల సమస్యలతో శతమాతమవుతోంది.ఉన్నతాధికారులు పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉండడంతో స్థానిక అధికారులకు తమకేమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగానే చర్చించుకుంపటున్నారు.ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు మండల సమస్యలపై ఆరా తీస్తే అధికారులు శ్రద్ధతో సమస్యలను పరిష్కరిస్తారని పలువురు స్థానికులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులే పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి అధికారులు హిస్టరీలో వివరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండల సమస్యలపై దృష్టి పెట్టాలని స్థానికలు కోరుతున్నారు.

### విద్యార్థినిలకు వేసవిలో ఉచిత శిక్షణ తరగతులు

పోలీసు కమిషనర్ సాయి చైతన్య

వివరాలు లోపలి పేజీల్లో...

### రాజీవ్ యువవికాస్ దరఖాస్తుల

# గడువు పెంచాలి

సర్వర్ డౌన్ సమస్యతో ఆదాయ, కుల ధృవపత్రాలకు బ్రేక్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల యువతీ యువకుల స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాస్ యోజన పథకానికి రాష్ట్రవ్యాప్తంగా స్పందన పెరిగింది. నిరుద్యోగ యువతీ యువకులు 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు స్వయం ఉపాధి నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానించగా రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన వచ్చింది. స్పందనను చూసి యువతను ప్రోత్సహించాలని ప్రభుత్వం గడువును ఏప్రిల్ 14కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయం కొంతమేరకు లాభం చేకూరిన మీసేవ ద్వారా కుల, ఆదాయ ధృవీకరణ పత్రం అడగటంతో యువతీ యువకులు మీ సేవ కేంద్రాల చుట్టూ తిరిగి నాన తంటాలు పడి ఎలాగోలా దరఖాస్తు చేసుకున్నారు. కాగా కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయం అధికారుల చుట్టూ తిరిగిన పని కావటం లేదు. సర్వర్ డౌన నెట్‌వర్క్ సమస్య తలెత్తడంతో రోజుకు ఐదు, పది, పదిహేను కంటే ఎక్కువ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది. కొన్నిచోట్ల ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారునికి రేషన కార్డు ఉంటే ఆదాయ ధృవీకరణ అవసరం లేదని చెబుతున్నప్పటికీ ఒక్కో మండలంలో వందల సంఖ్యలో కుల ధృవీకరణ దరఖాస్తులు రాగా నెట్‌వర్క్ సమస్యతో చేయలేకపోతున్నామని సంబంధిత అధికారులు తెలుపటం విశేషం. మీ సేవ కేంద్రాలలో సైతం సర్వర్ డౌన్ సమస్య తలెత్తడంతో దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీంతో పాటు పదవ తరగతి పరీక్షలు ముగియడంతో పాలిటెక్నిక్, ఇంటర్ కోసం విద్యార్థులు కుల, ఆదాయ సర్టిఫికెట్లు దరఖాస్తులు చేసుకోవటంతో దరఖాస్తులు పెరుగుతున్నాయి. ఇదిలా ఉండగా శనివారం హనుమాన్ జయంతి, ఆదివారం సెలవు, సోమవారం అంబేడ్కర్ జయంతి రావటంతో దరఖాస్తుదారులకు ఆన్‌లైన్ ద్వారా, గానీ నేరుగా గానీ దరఖాస్తు చేసుకోవటం ఇబ్బందిగా మారిందని చెప్పాలి. ఒకపక్క కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు రాకపోవంతో నిరాశతో ఉన్న యువతీ యువకులకు పండగలు, సెలవులు రావటం కొంతమేరకు దరఖాస్తులు చేసుకునేందుకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయాలన దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం మరోకసారి ఏప్రిల్ 20 వరకు దరఖాస్తులు తీసుకునేలా వెసులుబాటు కల్పించాలని జిల్లాలోని యువకులు కోరుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తహసీల్దార్లు సైతం నెట్‌వర్క్ సమస్య ఉండటంతో సైట్ రావటం లేదని మా సిబ్బంది వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని చెబుతున్నారు. ఆదివారం సెలవు దినం కూడా పనిచేసే దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి సర్టిఫికెట్లు వచ్చేలా చూస్తామని చెబుతున్న పరిస్థితి. కానీ రాజీవ్‌యువ వికాస్ కోసం దరఖాస్తు చేసుకునే యువతీ యువకులు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు దరఖాస్తు చేసుకుంటామా లేదా అని సందిగ్ధంలో పడ్డారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి పెంచుతారా లేదా అన్నది మాత్రం వేచి చూడాల్సిందే.

# దళితబంధు లబ్ధిదారుల రూ.2 లక్షల విరాళం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా తిరిగి కెసీఆర్ పాలనను కోరుకుంటున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ కోసం దళిత బందు లబ్ధిదారులు తమ సొంత డబ్బులు రూ.2 లక్షలను విరాళంగా పార్టీకి అందజేశారు. ఈ మేరకు ఆదివారం చందర్‌కు లబ్ధిదారులు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ కెసీఆర్ తిరిగి సీఎంగా రావాలని స్వచ్ఛంధంగా ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. కెసీఆర్ పదేళ్ల పాలనలో సకల వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా దళిత బంధు పథకాన్ని అమలు చేసిన ఘనత తొలి సీఎంగా కెసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్, నాయకులు నీరటి శ్రీనివాస్, చింటూ, శ్రవణ్, కొర్రి ఓదెలు, కోడి రామకృష్ణ, అయిత నాగరాజు, రొడ్డ లక్ష్మి, శాంతలక్ష్మి, హరికృష్ణలు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గౌసియా బేగం ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాభిమానాన్ని చూరగొన్న గొప్ప నాయకుడు శ్రీపాదరావు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని అంబేడ్కర్‌చౌక్, ఎన్‌టిపిసి పట్టణంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నాయకులు కుడుముల సంజీవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణిలు పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ జయంతి పుస్కరించుకొని పార్టీ పిలుపు మేరకు మహానీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేపట్టి పాలాభిషేకం చేశారు. పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నాయకులు కోమల మహేష్, మచ్చ విశ్వాస్, తోట కుమారస్వామి, రేగొండ రాజన్న, వెంకటేష్, బాలసాని సత్తయ్యగౌడ్, గోలివాడ యాదవ్, శివరామకృష్ణ, ఆశీష్ ఆగర్వాల్, పల్లికొండ నర్సింగ్, విజయ్‌సింగ్, హరిసింగ్, సంతోష్, మైనార్టీ నాయకులు ఎరుకొండ తిరుపతి, బండారి శ్యామ్, జక్కుల నరహరి, బియ్యాల మహేందర్, భాస్కర్, అందె రాజ్‌కుమార్‌చారి, మామిడి వీరేశం, జనగామ శివరాంలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షిస్తేనే దేశానికి రక్షణ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటేనే అది దేశాన్ని కాపాడుతుందని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసి ప్రధాన కార్యదర్శి, తిమ్మాపూర్ మండల కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్ పేర్కొన్నారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ కొత్తపల్లి, రేణిగుంట, గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సిరాజ్ హుస్సేన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, మహాత్మా గాంధీ రాజ్యాంగం చిత్రపటాలతో వాడ వాడన ఇంటింటా పాదయాత్ర చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అదిష్టానం సూచనల మేరకు చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఉద్దేశ్యాన్ని ప్రజలందరికి వివరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధవేని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, దన్నమనేని సురేంద్ర రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బొంగాని రాజు, రెడ్డిగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమాన్ ఎంటిఎస్ డివిజన్ కార్యదర్శిగా విష్ణువర్ధన్



**ప్రజాపక్షం/చొప్పదండి:** భారతీయ మజ్దూర్ సంఘ్(బిఎంఎస్) అనుబంధ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పోస్టుమాన్ ఎంటిఎస్ కరీంనగర్ డివిజన్ కార్యదర్శిగా ఓరుగంటి విష్ణువర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కరీంనగర్ ప్రధాన పోస్టాఫీసులో పోస్టల్ ఉద్యోగుల సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని బిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు పసుల శ్రావణ్ ప్రకటించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగుల హక్కుల సాధన, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని బిఎంఎస్ నేతృత్వంలోని యూనియన్ వేదికగా ఉద్యోగుల సమస్యలకు సమగ్ర పరిష్కారం తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వీరు గతంలో ఏబివిపిలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాద్యతలు నిర్వహించడమే కాక, చొప్పదండి పట్టణ ప్రముఖ్‌గా కూడా సేవలు అందించారు.

## అంబేద్కర్ దేహాన్ని తరలించేందుకు పైసలడిగిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే..



**ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి:** అణగారిన వర్గాల్లో వెలుగులు నింపడంతో పాటు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లేలా రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్‌దేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనీయకుండా ముంబాయికి తరలించిన కాంగ్రెస్ పార్టీ, ఆ తరలింపుకయ్యే విమాన చార్జీలు చెల్లించాలంటూ అంబేద్కర్ సతీమణీకి బిల్లులు పంపిని నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్‌దే అన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చారు. అంబేద్కర్‌చిత్రపటాలు, కాషాయ జెండాలతో కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. స్వయంగా బైక్ నడుపుతూ అంబేద్కర్ స్టేడియం, కోతిరాంపూర్, కమాన్ చౌరస్తా, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, గీతాభవన్, సర్క్యూట్ గెస్ట్ హౌస్ మీదుగా కోర్టు చౌరస్తా వరకు చేరుకున్నారు. అనంతరం అక్కడ బిజెపి నాయకులతో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచినీళ్లతో శుద్ధి చేశారు. జై భీమ్, జై బిజెపి అంటూ నినాదాలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, అందులోభాగంగా అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేయడమే అంబేద్కర్ గొప్ప చరిత్రను భావితరాలకు తెలియజేయడమే మనలోని అజ్ఞానాన్ని పారద్రోలి వెలుగులు నింపుకునేలా చేయడమే. ఆయన ఆశయాలను కొనసాగించడమే. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్, అంటరానితనాన్ని పాతాళానికి తొక్కి కుల రక్కసిని కూకటి వేళ్లతో పెకలించేందుకు తన జీవిత సర్వస్వాన్ని దారపోసిన మేధావి, భారత ప్రజాస్వామ్యానికి దిక్సూచి. అణగారిన వర్గాల ఆత్మగౌరవ పతాకం అంబేద్కర్. పేద దళితకుటుంబంలో పుట్టి తిండి కోసం అనేక తిప్పలు పడ్డ వ్యక్తి ఎంత ఆకలి వేసిన ఒక్క పూటే భోజనం తింటూచదువుకున్న మహనీయుడు అని అన్నారు. 1951లో హిందు కోడ్ బిల్లు, సామాజిక న్యాయ సాధికారత అంశాలపై అంబేద్కర్ అభిప్రాయాలను నెహ్రూ వ్యతిరేకిస్తే మనస్తాపానికి గురై న్యాయశాఖ మంత్రి పదవికి అంబేద్కర్ రాజీనామా చేశారు. ఆ తరువాత 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని నిలబెట్టి అంబేద్కర్‌ను ఓడించిన నీచమైన చరిత్ర కాంగ్రెస్‌దే అన్నారు.

## గురువు మరణం తీరనిలోటు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని రిటైర్డ్ ఉపాద్యాయుని మరణంతో విద్యాబుద్దులు నేర్పిన గురువు దీర్ఘకాలికంగా అనారోగ్యంతో తనువు చాలించాడు.ఎల్లారెడ్డిపేటలో విషాదచాయలు అలుముకున్నాయి.టీపీటీఎఫ్‌లో రాష్ట్ర అద్యక్షులుగా 2023 వరకు పని చేశారు.మండల కేంద్రంతో పాటు కోరుట్లపేట,నారయణపూర్‌లో పది సంవత్సరాలుగా ఉపాద్యాయ వృత్తిలో ప్రాథమికంగా విధులు నిర్వహించారు.మాస్టారు మరణించడంతో అతని శిశ్యులు చాల దిగ్బ్రాంతికి లోనయ్యారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య అంత్యక్రియలో పాల్గొని పాడెను మోశారు.టీఎన్జీవో జిల్లా అద్యక్షులు ఎలుసాని ప్రవీణ్‌కుమార్ తమ సంతాపాన్ని వెలిబుచ్చారు.పలువురు నాయకులు,గ్రామస్థులు,సీనియర్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని అల్మాస్‌పూర్ గ్రామంలో బీజేపి మండల అద్యక్షులు తిరుపతిరెడ్డి,ఉపాద్యక్షులు దాసరిగణేష్ అద్వర్యంలో పల్లెలకు,ప్రతిబస్తీకి వెల్లి కలియతిరిగారు.దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు.శనివారం ఆయన మాట్లాడుతూ చలో గావ్,చలోబస్తీ కార్ర్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని తెలంగాణాలో బీజేపి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకువెళ్ళడము మాకర్తవ్యమని అన్నారు.ఆయన వెంట మండల సోషల్‌మీడియా కన్వీనర్ కిరణ్‌నాయక్ ఉన్నారు.

## బసంత్‌నగర్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కన్నాల ప్యాక్స్ ఛైర్మన్, బసంత్ నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహార్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీపాదరావు సేవలను కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్టానికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు అందించిన నాయకుడు శ్రీపాదరావు అని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్‌గౌడ్, నాయకులు పర్శవేని శ్రీనివాస్ యాదవ్, వాసుదేవరావు, శ్రీనివాస్, మేడం బాపు, లక్ష్మణ్, బోదాసు శంకర్, కాదాసి తిరుపతి, ఖాలీక్, ఖదీర్, ఖరీం, తువ్వ సతీష్, చంటి, పోచంలు పాల్గొన్నారు.

## పల్లెలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మేదరి సంఘం నుండి వ్యవసాయ భూములకు వెళ్లే దారిలో 159 మీటర్ల పొడవు జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులు శనివారం మాజీ జడ్పిటిసి సారంగి సొందన్న, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు బబ్లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో బాలమల్లుగౌడ్, మనోహర్, డాక్టర్ సత్యనారాయణ, రవి, రాజు, లక్కి, శివ, ప్రాంకిల్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ధర్మపురి అరవింద్‌కు సన్మానం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండలానికి చెందిన గౌడ సంఘ సభ్యులు ఆదివారం హరీష్‌గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురిను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం వారు సంఘం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాల్సిందిగా వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలోని పవిత్రమైన ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి సహకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు నరేందర్‌గౌడ్, రమేష్‌గౌడ్, ప్రవీన్‌గౌడ్, శ్యామ్‌గౌడ్, హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి..

### దళిత సంఘాల ఐక్యవేదిక నిర్మల్ జిల్లా..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని టిఎన్జీవో సంఘ భవనంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా సమావేశం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ సోమవారం రోజు జరగబోయే ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ భీమ్రావ్ రాంజీ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా ప్రజలందరికి తెలియజేశారు.ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలకు నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫి నగర్ లో గల నిర్మల్ బుద్ధ విహార్ నుండి బైక్ ర్యాలీ నీ డిజె సౌండ్ సిస్టంతో పంచశీల నీలి జెండాలను ఊపి ప్రారంభించబడును అక్కడి నుండి మంచిర్యాల్ చౌరస్తా ప్రోఫెసర్ జయశంకర్ చౌరస్తా,మయూరి హోటల్ బుధవార్ పేట్ పింజరిగుట్ట మీదుగా 9 గంటలకు చేరుకుంటుంది అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పంచశీల నీలి జెండాలను ఎగురవేసి పంచశీల ప్రార్థన జీవితాన్ని ఆలపించి తిరిగివ కార్యక్రమం అనంతరం అంబేద్కర్ చౌక్ నుంచి 11గంటలకు ర్యాలీ ప్రారంభమై పాత నేషనల్ హైవే రోడ్డు గుండా బయలుదేరి అంబేద్కర్ భవనం వరకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది.అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ జయంతి మహాసభ జరుగుతుంది.వివిధ వక్తలచ ప్రసంగాలు జరుగుతాయి.సభ అనంతరం సమాచార శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.భోజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ లు,దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు వివిధ రాజకీయ పక్షాల నాయకులు పెద్ద ఎత్తున హాజరగుచున్నారు.కావున నిర్మల్ జిల్లా లోని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కార్యవర్గ సభ్యులు వివిధ ప్రజా సంఘాల నాయకులు అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ పడిగెల రాజేశ్వర్,అంబేద్కర్ విగ్రహ భవన కమిటీ అధ్యక్షులు,ముడుసు సత్యనారాయణ,తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెలుమల ప్రభాకర్,ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు డి.రాములు,మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలుమాల రాజేశ్వర్,ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం సెంట్రల్ కమిటీ నాయకులు మైపాల్ ప్రభుదాస్,కార్యవర్గ సభ్యులు కే.వసంత్,అనంత రావు దుర్గే లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినిలకు వేసవిలో ఉచిత శిక్షణ తరగతులు

### పోలీసు కమిషనర్ సాయి చైతన్య



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ జిల్లాలోని మహిళా విద్యార్థినిలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25 నుంచి మే 5వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఆర్మూర్ రోడ్డులో గల ఆర్.బి.వి.ఆర్.ఆర్. స్కూల్, నిజామాబాద్‌లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే విద్యార్తినిలకు ఉదయం అల్పాహారం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యేవారు 9వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలు అర్హులని తెలిపారు. శిక్షణ శిబిరంలో విద్యార్థినిలకు తమను తాము రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్, భవిష్యత్తు నిర్మించుకోవడానికి మోటివేషన్, సమాజంలో మహిళలపై జరిగే నేరాల పట్ల పోలీసు తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల విద్యార్థినిలు తమ పేర్లను ఈనెల 13 నుండి 24వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని, సెల్‌ఫోన్‌లో 90009 94312లో సంప్రదించాలన్నారు.

# వనజీవి రామయ్య మరణం ప్రకృతికి పర్యావరణానికి తీరని లోటు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** వనజీవి రామయ్య మ రణం ప్రకృతికి తీరని లోటని ప్రకృతి ప్రేమికులు రావుట్ల జనార్ధన్ తెలిపారు. ప్రకృతి అంటే రామయ్యకు ప్రాణమని, ఎప్పుడు ప్రకృతిలోనే గడిపేవాడిని, పర్యావరణం కోసమే ఆలోచించే వాడని ఆయనతో ఉన్న అనుభవాలను ప్రజాపక్షంతో పంచుకున్నారు. 2019 అక్టోబర్ 13న వనజీవి రామయ్య జెడి లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా సూర్యపేట జిల్లా కోదాడలో సన్మానం పొందటం నా అదృష్టమని వనజీవి రామయ్య మరణించారనే విషయం నమ్మలేకపోతున్నామని వారి మరణం ప్రకృతికి, పర్యావరనానికి తీరని లోటని వారు ఎక్కడ ఉన్న వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తామన్నారు. ఆయన సజీవంగా మనతో లేకున్నా ఆయన పెంచిన మొక్కలు, చెట్లు వృక్షాలుగా మారి ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, భౌతికంగా లేకున్నా వాటిల్లో కనిపిస్తారని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం / మంచిర్యాల :** మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2001, 2002 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా సమ్మేళనం నిర్వహించారు. పాత మిత్రులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరిస్తూ, బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యాబుద్ధి నేర్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. సంగీతం, ఆటపాటల మధ్య హర్షాతిరేకాలతో సమ్మేళనం సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు భీరయ్య, కన్నయ్య, సత్యనారాయణ, నర్సయ్య, సత్తయ్య, స్వయం ప్రభావతి, విశ్వనాథం, షరీఫ్, గణపతి రెడ్డి, జమున రాణి, గాంధీ, రాములు, సుబ్బలక్ష్మి సహా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ జడ్పీహెచ్ఎస్ 2003–2004 వ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్‌లోని సరస్వతి దేవి అమ్మవారికి పూలమాలలు అలంకరించి కొబ్బరికాయలు కొట్టి విద్యార్థులందరూ నమస్కరించుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ బృందంతో కాసేపు గడిపి ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు యాలం ఇకలేరు

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామ పంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన యా లం నర్సింహారావు రైతు ఏప్రిల్ 7 న అకాల వడగండ్ల వానతో వరిపంటలో వడ్లు రాలి పంట నష్టం రావటంతో మనస్థాపనకు లోనై ఆత్మహత్యకు పాల్పడి వారం రోజులుగా హన్మకొండలో మాక్స్ కేర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మృత్యువుతో పోరా డి ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యు ల ద్వారా విషయం తెలుసుకున్న మండలంలో రైతులు ప్రజలు ఆశ్చర్యనికి లోనయ్యారు యా లం నర్సింహారావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని పంటకు నష్ట పరిహారం చెల్లించాలని, ప్రతిపక్ష నాయకులు పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు




ప్రజాపక్షం / ఆర్మూర్ : మునిసిపల్ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం పిపి త్రి, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ విద్యార్థులకు సర్టిపికెట్లతో పాటు వారిని అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మా పిల్లలకి ఇంత చిన్న వయసులో ఇటువంటి గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలు ఏర్పాటు చేసి పిల్లలను ఉత్తేజపరుస్తున్నందుకు తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ పిపి త్రీ విద్యార్థులు విద్యాభ్యాసంలో మొదటి ఘట్టాన్ని పూర్తిచేసుకుని ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ వేడుక నిర్వహించడం జరిగిందని, అంతేకాకుండా 5వ తరగతి విద్యార్తులు ప్రాథమిక విద్యను విజయవంతం పూర్తిచేసుకొని హైస్కూల్ విద్యలోకి అడుగు పెడుతున్న సందర్భంగా విద్యార్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు. విద్యార్థులు విద్యాభివృద్ధిలో ఈ తరహా కార్యక్రమాలు వారికి చాలా ఉత్తేజాన్ని కలిగిస్తాయని అంతేకాకుండా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచి జ్ఞానం, నైతిక, సంస్కారం పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా శ్రీ భాషిత పాఠశాలలో వచ్చే సంవత్సరం నుండి నూతన మెళకువలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థులకు విద్యపై ఆసక్తి కలిగే విధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి రథోత్సవం

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :**ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పంచవిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తులన రథోత్స వంపై ఆసీనులై, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాంతంలో సీతారామ స్వామి గోవిందా నామస్మరణ లతో మారుమోగాయి. రథోత్సవం ముందు భక్తులు భజన కీర్తనలు కోలాటాలు మహిళల దాండియా ఆట లతో డీజె పాటలతో స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారిని దర్శించుకునేందుకు మహిళలు మంగళహారతలు తీసుకు వచ్చి స్వామివారికి కట్న కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ చంద్రారావు, చిన్ని లక్ష్మారెడ్డి బిందెల నర్సయ్య, సత్యం రెడ్డి, ఆలయ అర్చకులు రామకృష్ణమాచార్యులు, యజ్ఞచారి శ్రావణ్ కుమార్ చార్యులు మాజీ గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీపాద సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు రాష్ట్రానికి, కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి అని పెద్దపల్లి, సుల్తానాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎల్. రాజయ్య, గాజుల లక్ష్మీ రాజమల్లు అన్నారు. శ్రీపాద రావు వర్ధంతిని పురస్కరించు కుని పెద్దపల్లి మున్నూరు కాపు సంఘం ఆధ్వ ర్యంలో ఆదివారం కరీంనగర్ బస్టాండ్ వద్ద శ్రీపాద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. శ్రీపాద రావు చేసిన సేవలను కొనియా డారు. శ్రీపాద రావు ఆశయాలను కొనసాగించా లని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు సంఘం నాయకులు తూముల శ్రీనివాస్,ఆకుల వివేక్ స్వామి, మంథని మాజీ మార్కెట్ చైర్మన్ ఆకుల కిరణ్, కొట్టె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో శ్రీపాదరావుకు ఘన నివాళులు



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లో మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి కార్యక్ర మాన్ని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య అధ్యక్ష తన ఆదివారం చేపట్టారు. శ్రీపాదరావు చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. బస్టాండు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా, మంథని శాస నసభ్యుడిగా శ్రీపాదరావు అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు హనుమకొండ రాము, రాణాపూర్, బామ్లానాయక్‌తండా మాజీ ఉప సర్పంచులు బాలగొని కుమార్‌గౌడ్, బదావత్ జ్యోతి శంకర్ నాయక్, నాయకులు భూతగడ్డల రమేష్, సంపంగి కుమార్, కొమిరె సురేష్, ఎరు కల సాగర్, భూతగడ్డల రమేష్, నేరెళ్ల సత్యనారా యణ, జైపాల్, సొలంకి శేఖర్, మడిపెల్లి సంజీవ్, తలారి శంకర్, చిలగాని రాజేశం, ఫయాజ్, బడుగు మహేందర్, అంజినాయక్, సంపంగి నర్సింహులు, దారంగుల రాజేశం, మహ్మద్ షబ్బీర్, బూడిద కుమార్, గొట్టె కనకయ్య, సంపంగి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు






**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో నిర్వహించిన హనుమాన్ చిన్నజయంతి ఉత్సవాలు ఆదివారం ముగిశాయి. కల్యాణ కట్టలోని మాల విర మణ మండపంలో ఉత్సవ మూర్తులను తిరిగి యాగ శాలలో తీసుకురావడంతో ఉత్సవాలు ముగిసినట్టు ఆలయ స్థాన చార్యులు కపిందర్ శర్మ తెలిపారు. మూడు రోజుపాటు నిర్వహించిన వేడుకలకు రాష్ట్రం నలుమూలాల నుండి వచ్చిన సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు, దీక్ష స్వాములు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. హనుమాన్ జయంతి రోజు రాత్రి 80 వేల పై చిలుకు భక్తులు, దీక్ష పరులు స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆలయ అధి కారులు తెలిపారు. చివరిరోజు స్వామివారిని అర్చ కులు తమలపాకులతో అలంకరించి, భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. ఉత్సవాల ముగింపు రోజు కోనేరులో నీటిని నింపకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. కోనేరు పరిసర ప్రాంతాల్లో కుప్పలు, కుప్పలుగా స్వాముల దీక్ష బట్టలతో నిండి పోయాయి. ఈ మూడు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ కొండపైన ఉంటూ నిరంతరం పర్యవేక్షించారు. ఉత్సవ కమిటీ ప్రత్యేకాధికారి ఇ.శ్రీనివాసారావ్, ఆలయ ఈవో శ్రీకాంతరావు, ఉత్సవ కమిటీని, నిరంతరం పనిచేసిన అన్ని శాఖల అధికార యంత్రాంగాన్ని అభినందిం చారు. మొత్తానికి చిన్న హనుమాన్ జయంతి ఉత్స వాలు అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు మినహా సాఫీగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చు కున్నారు

## నిధులు మంజూరైనా కానరానీ మరమ్మతులు!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం నగర 2వ డివిజన్ పికె రామయ్యకాలనీలో ఎన్టీపీసీ సీఎస్సార్ ఆధ్వర్యంలో తాగునీటి శుద్ధి కేంద్రాన్ని(ఆర్వో ప్లాంటు) ఏర్పాటు చేశారు. అయితే గత కొన్నేళ్లుగా ప్లాంటు సక్రమంగా నడవడంలేదు. మరమ్మతులు చేప ట్టకపోవడంతో కాలనీవాసులు తాగునీటికి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. పంపుమో టార్లు బాగు చేసి ఆర్వో ప్లాంటును అందుబాటులోకి తీసుకరావాలని స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ ఎన్టీపీసీ అధికారులను కోరారు. దీంతో ఆర్వో ప్లాంటు మరమ్మతులకు అవసరమైన రూ.7 లక్షల నిధులను రామగుండం నగరపాలక అధికారులకు ఎన్టీపీసీ సీఎస్సార్ అధికారులు అందజే శారు. నిధులు మంజూరైన మరమ్మ తులు చేపట్టకపోవడంతో తాము ఇబ్బం దులకు గురవుతున్నామని కాలనీవా సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలంలో తమకు తాగునీరు అందించాలని వెంటనే ఆర్వో ప్లాంటుకు మరమ్మతులు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీని కాలనీ ప్రజలు కోరుతున్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని చేతన హైస్కూల్లో 20032004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మే ళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు వారికి పాఠ్యాంశాలను బోధించిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసి వారు చెప్పిన పాఠాలు ఈరోజు మేము ఈ స్థాయిలో ఉండడానికి కారణమని అన్నారు. అదేవిధంగా అప్పటి రోజుల్లోని ఆనంద సన్నివేశాలను చిన్ని చిన్ని సరదా విషయాలను గుర్తుచేసుకొని ఉత్సాహంగా ఉల్లాసంగా ఆనందంలో తెలియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ కొత్త అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి





**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షు లుగా ఎన్నం కిషన్ రెడ్డి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఆదివారం జగిత్యాలలోని బీఎల్ ఫంక్షన్ హాల్లో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో రెండేళ్ల కాలం పాటు కొనసాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ప్రెస్ క్లబ్ కొత్త అధ్యక్షులు కిషన్ రెడ్డి తెలిపారు.ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మెన్నేని రవీందర్ రావు,ప్రధాన కార్యదర్శిగా తిరునగరి శ్రీని వాస్,ఉపాధ్యక్షులుగా ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా రాగం రమేష్, సంయుక్త కార్యదర్శిగా ఆనం తుల కాంతరావు,కార్యవర్గ సభ్యులుగా కొకంటి మహేంద్ర నాథ్, కాముని శ్రీనివాస్, వీర్ల కిషన్ రావు, నక్క సతీష్ లు,గౌరవసలహా దారులుగా ధ్యావరా సంజీవరాజులు ఎన్నికైనట్లు కిషన్ రెడ్డి తెలి పారు.నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## వాణి విద్యాలయంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం ఘనంగా జరిగింది. పాఠశాలలో 200405 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులందరూ పాఠశాలలో కలుసు కుని ఆనాటి తీపి గుర్తులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం గట్ల శ్రీనివాస్, సంగనబట్ల దినేష్, అక్కనపెల్లి శ్రీనివాస్, సంగనబట్ల దత్తాత్రిలతోపాటు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపిక లను అందజేశారు. తాము జీవితంలో ఏ విధంగా స్థిరపడింది కుటుంబ నేపథ్యాన్ని బాల్య మిత్రులతో పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు నలువాల వెంకటర మణ, రామడుగు సుధీర్, బండి మహేష్, కాశెట్టి రమేష్, దొంతుల శ్రీధర్, మధు, మహదేవ్, రామగిరి నరేష్, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చెత్తలో సేంద్రియ ఎరువులు..రైతుకు ఎంతో మేలు..

రైతులకుతక్కువ ధరకే ఎరువుల పంపిణీ,డి.ఎల్.పి.ఓ అజీజ్ ఖాన్

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లాకే వన్నెతెచ్చేలా తడి పొడి చెత్తను సేకరణ ద్వారా వర్మికంపోస్టు తయారు చేస్తూ భూములకు సారవంతం పెంచేందుకు,సేంద్రియ ఎరువు తయారు చేయడం అధిక దిగుబడులు వచ్చేందుకు ఉపయోగపడుతుందని దీంతో జిల్లాలోనే సారంగాపూర్ మండల్ జాం గ్రామపంచాయతీ ఆదర్శంగా నిలుస్తుందని డీఎల్పిఓ అజీజ్ ఖాన్ అన్నారు.ఆదివారం రోజు రైతులకు తక్కువ ధరకే సేంద్రియ ఎరువు అమ్మడం జరుగుతుందని దీంతో గ్రామపంచాయతీకి ఆదాయం రెట్టింపు అవుతుందని అన్నారు.ఇప్పటివరకు మన జిల్లాలో ఏ గ్రామ పంచాయతీలో చేయలేని పని జాం గ్రామంలోని వర్మి కంపోస్టులు తయారుచేసి ప్రైవేట్ ఎరువుల కంపెనీలకు దీటుగా ముందుకు వెళుతుందన్నారు.ఎప్పటికప్పుడు సెగ్రిగేషన్ షెడ్ సందర్శించి తడి చెత్త సెకరణ ద్వారా తయారుచేసిన సేంద్రియ ఎరువులను గ్రామంలోని రైతు మొత్తం జీవన్ రెడ్డి అమ్మడం జరిగిందని వారితో పాటు మరికొందరు రైతులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ప్రవేట్ కంపెనీలు సరఫరా చేసే ఎరువుల కంటే నాణ్యమైంది అన్నారు.

**మండలంలోని అన్ని గ్రామాలలో వర్మి కంపోస్ట్ తయారు..**

సారంగాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో వర్మి కంపోస్ట్ తయారీకి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని,రైతుల సహకారంతో కూడా మరింత ముందుకు వెళ్ళవచ్చని,తడి పొడి చెత్త సేకరించి వర్మి కంపోస్టు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులకు మోటివేషన్ చేసేందుకు గ్రామాలలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.

# యువత రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి

అడిషనల్ ఎస్పి చిత్తరంజన్ దాస్



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** సాటి మానవుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన రక్తాన్ని దానం చేసి యువత ప్రాణదాతలుగా నిలవాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అదనపు ఎస్పి చిత్తరంజన్ దాస్ అన్నారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సిద్ధార్థ యువజన సంఘం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధి కోసం చదువులో నిబద్ధత చూపాలని, సమాజాభివృద్ధికి తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. అలా చేస్తే మంచి సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, మంచి కోరే యువత శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని అంబేద్కర్ యూత్ నిర్వహించడం ఆనందంగా ఉందని, ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు. శిబిరాన్ని ప్రారంభించేందుకు వచ్చిన అదనపు ఎస్పికి భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షుడు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, స్థానిక సిఐ సత్యనారాయణ, రక్తం నిధి డాక్టర్ అజ్మద్, సిబ్బంది, సంఘ నాయకులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి విజయ్, నాయకులు శ్యామ్ రావు, దొందు జి దుర్గే, రోషన్, అరుణ్, దుర్గం చింటూ, శివాజీ, విట్టల్, బల్వంత్ పాల్గొన్నారు.

# రక్షణతోనే నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి

డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ ప్రాధాన్యంతో సాధించాల్సిన అవసరం ఉందని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం ఎం. శ్రీనివాస్‌తో కలిసి నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ఏరియాలోని ఉపరితల గనిని సందర్శించిన వెంకటేశ్వర్లు కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో యంత్రాల పనితీరును పరిశీలించి నిల్వ ఉన్న బొగ్గును వీలైనంత త్వరగా వినియోగదారులకు రవాణా చేయాలని, నిర్దేశిత లక్ష్యాలను రక్షణతో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఉపరితల గనులకు అవసరమైన యంత్రాలు, సామగ్రి సమకూర్చుకోవాలని, ఒబి గుత్తేదారులు సిఆర్ఆర్, జివిఆర్ ప్రతినిధులకు, ఉపరితల అధికారులకు ఎప్పటికప్పుడు లక్ష్యాలను అధిగమించాలన్నారు. అన్ని అవసరమైన సదుపాయాలు కల్పించుకుంటూ, రక్షణ నియమాలు పాటిస్తూ, 2025–26 ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి ఉద్యోగి, అధికారి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, ఉపరితల గని మేనేజర్ శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్, ఒబి కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్



**ప్రజాపక్షం / కాసిపేట :** ప్రతి పేదవాడు మంచి నాణ్యమైన భోజనం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్ తెలిపారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామంలో ఆయన లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఎంఎల్ఏ, రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సంక్షేమమే లక్ష్యంగా తీసుకుని నాణ్యమైన బియ్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు మైదం రమేష్, గోలేటి స్వామి, రాజమౌళి, కస్పడి శ్రీను, మెరుగు శ్రీను పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా వాసులు హాజరు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** హైదరాబాదులోని జలవిహార్ లో ఆదివారం నిర్వహించిన మున్నూరు కావు దశ దిశ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా మున్నూరు కావు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల అశోక్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూసాల పోశెట్టి తో పాటు వివిధ పత్రికల విలేకరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కన్వీనర్ వృద్ధిరాజు రవి చంద్ర తో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు మాట్లాడారు.హక్కుల సాధనకు ఒక్కతాటిపై పోరాడుదామని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ కేంద్రంతో కొట్లాడి ఒప్పించుకునేలా అందరి సహాయ సహకారాలు ఉండాలన్నారు.అలాగే వచ్చే నెల జరగబోయే మూన్నూరు కాపుల ఐక్యతను చాటాలన్నారు.ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మ ణ్ పటేల్,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య,బిజెపి రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మ ణ్,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్య,సీనియర్ నాయకులు కె.కేశవ రావు.కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి హిందువు భాగస్వామ్యంతో శోభయాత్ర విజయం



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** హనుమాన్ శోభాయాత్ర విజయవంతంగా నిర్వహించడానికి ప్రతీ హిందువుడు అందించిన సహకారం అభినందనీయమని హిందూ జాగరణ్ మంచ్ ప్రతినిధి శివ గౌడ్ అన్నారు. ఆదివారం పాత హనుమాన్ ఆలయంలో హిందూ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం జరిగిన వీర హనుమాన్ శోభాయాత్ర ఘన విజయం సాధించిందని, దానిని విజయవంతం చేయడంలో సహకరించిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, ఎస్‌పిఎం అధికారులకు, హిందూ జాగరణ్ మంచ్ కార్యకర్తలకు, ముఖ్యంగా దాతలందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి హిందువు ఇటువంటి కార్యక్రమాలలో మరింతగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హిందూ జాగరణ్ మంచ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఐక్యత, ప్రభుత్వ విద్య అభివృద్ధే లక్ష్యం

టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షురాలు వి. శాంతికుమారి




**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ :** అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘం టిఎస్‌యుటిఎఫ్ అని జిల్లా అధ్యక్షురాలు వి. శాంతికుమారి తెలిపారు. ఆదివారం కాగజ్‌నగర్‌లో టిఎస్‌యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా జిల్లా కార్యదర్శి రాజకమలాకర్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాంతి కుమారి మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా తీసుకుంటూ, ప్రాంతాలు, యాజమాన్యాలు, మతాలు, కులాల భేదాలు లేకుండా ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం కావాలన్న చారిత్రక ఆవశ్యకతతో టిఎస్‌యుటిఎఫ్ ఆవిర్భవించిందని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి రాజకమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల సాధనే టిఎస్‌యుటిఎఫ్ ధ్యేయమని, చదువులో ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించాలంటే ప్రభుత్వ బడుల అభివృద్ధే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రీతి, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు సాయికుమార్, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు బాజీఖాన్, శిరీష, సురేష్, జహీర్, విజయ్, రాజశేఖర్, ప్రవళిక, రష్మిక, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ మందమర్రి :** సింగరేణి ఉన్నత పాఠశాల మందమర్రి 1991, 92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల అనంతరం ఆదివారం మళ్లీ ఒకే వేదికపై కలుసుకున్నారు. మంచిర్యాల పట్టణ బైపాస్ రోడ్డుపై ఉన్న ఎస్ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ వంటి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులు పరస్పరం ఆలింగనం చేసుకుని, బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసాల సంపత్, తిరుపతి, అరుణ్ బాసం, చందు, గోవర్ధన చారి, సుప్రియ, తిరుమలదేవి, సుకన్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బోనస్ డబ్బులు కాజేసిన వారిపై ఎమ్మెల్యే మౌనం



**ప్రజాపక్షం/బాన్సువాడ:** కోటగిరి మండలంలో రైతులు తాము పండించిన వరి ధాన్యానికి బోగస్ పేర్ల తోబోనస్ డబ్బులను కాజేసిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు చేపట్టడంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మౌనం ఎందుకు వహిస్తున్నారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, బిఆర్ఎస్ నాయకులు షేక్ జుబేర్ అన్నారు. ఆదివారం బాన్సువాడ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న వరంగల్ ఎలకతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందడంతోపాటు, గ్రామాలలో అభివృద్ధి పనులు చకచకా సాగాయన్నారు. కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గంలో రైతులకు అందించే ధాన్యం బోనస్ డబ్బులను బోగస్ పేర్లతో కాజేసినప్పటికి ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు సమాధానం చెప్పాలన్నారు. ఈనెల 15న పట్టణంలోని భారత్ గార్డెన్‌లో నిర్వహించే రజతోత్సవ సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రానున్నట్టు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలపై మోసగించడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట...**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చక ప్రజలను మోసగిస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో రైతులను రాజులను చేస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను ద్రోహులను చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని, రైతు భరోసా పేరుతో రైతుకు దగా చేసిన ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవించిన వారు బిఆర్ఎస్ పార్టీలోకి రావాలని, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు తిరిగి సొంతగూటికి చేరాలన్నారు. కార్యక్రమంలోగణేష్, సాయిబాబా, రమేశ్ యాదవ్, శివసూరి, అఫ్రోజ్, సాయిలు, గంగారాం, సంజయ్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని వివిరావుపేట గ్రామంలో గల్ఫ్ సంఘ సభ్యులు గల్ఫ్ కుటుంబాల సభ్యులు గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. రెండు గ్రామాలను కలుపుకుని ఏర్పాటు చేసిన సంఘం గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు అండగా ఉండి, గల్ఫ్‌లో మరణించిన వారి కడసారి చూపు కోసం బాడీ ప్రీజర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని, గల్ఫ్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందించామని ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి గల్ఫ్ సంఘం ముందుండేలా నిర్ణయాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ సంఘం అధ్యక్షులు అశోక్, నిర్వాహకులు ప్రసాద్, మహేష్, నారాయణ గౌడ్, రఘు, శ్రీకాంత్, శ్రీను, రఘుపతి, శ్రీమన్, వెంకటేష్, సతీష్, ఆదిరెడ్డి తదితరులు ఉన్నారు.

## శ్రీపాదరావు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం / చందుర్తి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భీమరాజు కనకరాజు అన్నారు. శ్రీపాదరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలం లోని రామన్నపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగంపెల్లి కిషన్, నారాయణ, హన్మంత్, తిప్పని పోశెట్టి, చిన్నవేని బాబు,దుమ్మ శంకర్, భీమరాజు ఆనందం ,భూమయ్య, పత్తిపాక రాజయ్య, రాజేశం, గంగన్న, మల్లయ్య, పాల్గొన్నారు.

## కుటుంబ గొడవలతో వివాహిత అదృశ్యం..

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కు టుంబ గొడవలతో వివాహిత అదృశ్యమైన ఘ టన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుం ది. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్ర కారం మండలంలోని సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల (45) కూలి పనిచేస్తూ ఉండేది. ఇంట్లో కుటుంబ తగాదాల తో మనస్థాపం చెంది ఈ నెల 12న రోజులా గే ఉదయం కూచారం పనికి వెళ్లి సాయం త్రం ఇంటికి తిరిగి రాలేదు. సాయంత్రం ఇంటికి వచ్చినభర్త ఇంట్లో ఆరాతీయగా ఇ ంకా రాలేదని తెలిపారు. వెంటనే బంధువుల కు, తెలిసిన వారికి ఆచూకి తెలుపగా ఆ చూకి లేకపోవడంతో ఆదివారం ఎర్ర శ్యా మల భర్త ఎర్ర సత్తయ్య ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## బిపి మండల్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలి



**ప్రజాపక్షం / ముస్తాబాద్ :**రిజర్వేషన్లు కల్పించినది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అయితే 50శాతంగా ఉన్న బిసిలకు రిజర్వేషన్లు కల్పించింది మాత్రం బిపి మండల్ బిందేశ్వర్ ప్రసాద్ యాదవ్‌కు మాత్రం అన్నింట్లో అన్యాయమే జరిగింది. సగానికి పైగా జనాభా గల జాతి పితామహుడైన బిపి మండల్‌కు భారత రత్న ఇచ్చి గౌరవించాల్సిందిగా ఆయన జయంతి వర్ధంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బిసి నాయకులుగా డిమాండ్ చేస్తున్నామని బిపి మండల్ వర్ధంతి ముస్తాబాద్ మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో బిసిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మ ణ్ గౌడ్, బిసిటిఏ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం యాదవ్, డిటిఎఫ్ మండల అధ్యక్షుడు అంజా గౌడ్, సురేష్ గౌడ్, కట్టా నర్సింలు, జి. నర్సింలు, దేవయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం కేషనపల్లి గ్రామంలో ఆదివారం స్వర్గీయ శ్రీ శ్రీపాద రావు 26 వ.వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఈ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు యువ నాయకులు శ్రీను బాబు హాజరై శ్రీపాదరావు గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో శుభ్రతపై అవగాహన



**ప్రజాపక్షం/చందుర్తి :** మండలం లోని బండపల్లి గ్రామం లో రెండవ అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా శుభ్రత పై అవగాహణ కల్పించారు.చిన్నారుల పుట్టిన రోజు,గర్భినులు ,బాలింతలకు ఐసిడిఎస్ ప్రాముఖ్యత , 1000 రోజుల ప్రణళిక పై అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక అవగాహణ కాల్పించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం వజ్ర,గర్భినులు , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోదావరి నది తీరంలో పారిశుద్ధ్య పనులు

**ప్రజాపక్షం/ధర్మపురి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి గోదావరి నదీ తీరంలో ఆదివారం మున్సిపల్ అధికారులు సిబ్బంది చే పారిశుధ్య పనులు జరిపించారు. హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు హనుమాన్ జయంతి సందర్భంగా శని, ఆదివారం ధర్మపురి గోదావరికి భారీగా తరలివచ్చారు. దీక్షా వస్త్రాలు, స్వామివారి ఫోటోలు, పూజా కార్యక్రమానికి వినియోగించిన ఇతర సామగ్రిని గోదావరి తీరంతో పాటు నదీ నీటిలో విసర్జించారు. వస్త్రాలతో పాటు చెత్తాచెదారంతో నిండిన తీర ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ ప్రత్యేక సిబ్బందితో శుభ్రం చేయించి జెసిబి ద్వారా ట్రాక్టర్లతో తరలించారు. అదే విధంగా భక్తులు స్నానమాచరించడానికి షవర్లకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావడంతో భక్తులు స్నానాలచరించారు. గోదావరి నదీ తీరంలో యుద్ధ ప్రాతిపదికన ముమ్మర పారిశుధ్య పనులు జరిపించిన కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్‌లకు దేవస్థానం పక్షాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.